## ఘనంగా ముగిసిన ఇర్ఫాని దర్గ ఉర్సుఉత్సవాలు


కవ్వాలిలో పాల్గొన్న నిర్వహకులు, భక్తులు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబర్ 16, ప్రభాతవార్త:** సంగారెడ్డి సమీపంలో ఇర్ఫాని దర్గా ఉర్సు ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. రెండు రోజుల పాటు జరిగిన ఉర్సు ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారని నిర్వహకులు తెలిపారు. మొదటిరోజు గంధం ఊరే గింపు, అఖిలభారత కవి సమ్మేళనం, రెండవరోజు దీపారాధన, కవ్వాలి కార్యాక్రమాలు నిర్వహించడం జరిగిం దని నిర్వహకులు తెలిపారు. రెండవరోజు కార్యక్రమంలో చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభా కర్, డిసిసిబి ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మన్ మాణిక్యం, సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి, పులి మామిడిరాజు ముదిరాజ్ హాజరయ్యారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## రూ.కోటి 20 లక్షలతో సిసి రోడ్డు పనులు

### ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

**న్యాల్‌కల్, నవంబరు 16, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు 1 కోటి 20 లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. మండలంలోని హుసేన్‌నగర్, చీకుర్తి, అమీరాబాద్, ముర్తుజాపూర్, కాకిజనవాడ, చాల్కి గ్రామాల్లో సిసి రోడ్డుపనులకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ము న్నూర్ రవీందర్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రవికుమార్, కవిత సర్పంచులు జ్ఞానేశ్వర్ పాటిల్, సరోజినీ భూమారెడ్డి, శకుంతల వీరారెడ్డి, శరణప్ప, రుఖియ బేగం, జన్న, వితి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు చంద్రన్న, శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచ్ అంజన్న, ఎమ్మెల్యే తనయుడు మిథున్‌రాజ్, ఎంపిపి తనయుడు రత్నం, నాయకులు ఇజ్రాయిల్ బాబి, నాయకులు సత్యం ముదిరాజ్, మోహన్‌రెడ్డి, అనిల్, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఫిర్యాదులు అందిస్తున్న వినియోగదారులు

## ముఖా ముఖిలో విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదులు

**సిద్దిపేట రూరల్, నవంబర్ 16, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్(తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి) చైర్మన్ తన్నీరు రంగారావు అధ్వర్యంలో జిల్లా విద్యుత్ వినియోగదారులతో ముఖా ముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారులు 550 ఫిర్యాదులను రాత పూర్వకంగా అందించారు. మీటర్ రీడింగ్ ఎక్కువగా రావడంతో అధిక బిల్లులు వస్తున్నాయని, కనెక్షన్ డిస్కనెక్ట్ అయిన తర్వాత రీ కనెక్షన్ కోసం డీడీలు కట్టిన తరా ్వగా కనెక్షన్ ఇవ్వడం లేదని ఎస్సీ, ఎస్టీ గృహ వినియోగానికి వంద యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సేవలకు అవకాశం ఉన్న విద్యుత్ శాఖ అధికారులు అమలు చేయడం లేదని విద్యుత్ వినియోగదారులు ఫిర్యాదు చేశారు. పొలాలు, రోడ్ల పక్కన పాత స్తంబాలు,వైర్లు లూస్‌గా ఉండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న వాటిని మార్చడం లేదని పాత ఇనుప స్థంబాల స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేయాలని విద్యుత్ ప్రమాదాలు జరిగినప్పుడు త్వరగా స్పందించి నష్టపరిహారం చెల్లించాలని తదితర సమస్యలపై వినియోగదారులు ఫిర్యాదులు అందించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో విద్యుత్ నియంత్రణ మండలి సభ్యులు బండారు కృష్ణయ్య, మనోహర రాజు, విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక అధ్యక్షులు, విద్యుత్ శాఖ డైరెక్టర్, విద్యుత్ శాఖ ఎస్ఈ ప్రభాకర్, విద్యుత్ శాఖ అధికారులు మహేష్, శ్రీనివాస్, సుధీర్‌బాబు,పాండరి, శ్రీనివాస్, గంగాధర్, రాంబాబు, విద్యుత్ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్, నీరు విలువైనవి

## - సక్రమంగా వినియోగించుకోవాలి
## టి.రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ తన్నీరు రంగారావు



విద్యుత్ వినియోగదారుల ముఖా ముఖి కార్యక్రమంలో మాట్లాడుతున్న రంగారావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం వ్యవసాయ రంగానికి, గృహ, వాణిజ్య అవసరాల కోసం నాణ్యమైన విద్యుత్ సేవలు అందించేందు కోట్ల రూపాయాలను ఖర్చు చేస్తుందని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ తన్నీరు రంగారావు అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్(తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి) చైర్మన్ తన్నీరు రంగారావు అధ్వర్యంలో విద్యుత్ వినియోగాదారులతో ముఖా ముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 26 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని..రైతుల పక్షన రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థకు బిల్లులను చెల్లిస్తుందాన్నరు. రాష్ట్రంలో ఎత్తిపోతల ద్వారా రిజర్వాయర్‌లను నీటితో నింపడానికి 3500 మెగా వాట్ల విద్యుత్ ఖర్చువు తుందని దానిని రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. బహిరంగ మార్కెట్‌లో 3800 కోట్ల రూపాయాలతో విద్యుత్ కొనుగోలు చేసి రైతులకు ఉచితంగా విద్యుత్‌ను సరఫరా చేయడం జరుగుతుందన్నారు. దేశంలో వినియోగంలో ఉన్న విద్యుత్‌కు రెట్టింపుగా రాష్ట్రంలో విద్యుత్ వినియోగం ఉందని ఇది రాష్ట్ర ప్రభుత్వం సాధించిన ఘనత అన్నారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సంస్థల నుంచి నాణ్యమైన విద్యుత్ సేవలను పొందేందుకు ఎలక్ట్రిసిటి రెగ్యులేటరీ యాక్ట్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ విద్యుత్ వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. నాణ్యమైన విద్యుత్ పొందేలా విద్యుత్ సంస్థ ద్వారా సేవలు తీసుకోవాలన్నారు. విద్యుత్, నీరు చాలా విలువైనవని బాధ్యతగా విద్యుత్‌ను స క్రమంగా వినియోగించుకోవాలన్నారు. వంద యూనిట్ల వరకు ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్ పొందే హక్కు ఉందన్నారు. నాయిబ్రాహ్మణులకు, రజకులకు 250 యూనిట్ల కమర్షియల్ విద్యుత్ ఉచితంగా అందించడం జరుగుతుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యుత్ ప్రమాదం జరిగినప్పుడు ఎక్స్‌గ్రేసియా కోసం విద్యుత్ అధికారులను సంప్రదించాలన్నారు. వినియోగదారులు దేవుళ్ళలాంటి వారని వారితో ఉద్యోగులు మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలన్నారు. వినియోగదారులు రాష్ట్రస్థాయిలో ఫిర్యాదు చేయడానికి 040 23311127, 040 23311128కు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో విద్యుత్ నియంత్రణ మండలి సభ్యులు బండారు కృష్ణయ్య, మనోహర రాజు, విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక అధ్యక్షులు, విద్యుత్ శాఖ డైరెక్టర్, విద్యుత్ శాఖ ఎస్ఈ ప్రభాకర్, విద్యుత్ శాఖ అధికారులు మహేష్, శ్రీనివాస్, సుధీర్‌బాబు, పాండరి, శ్రీనివాస్, గంగాధర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్‌తో ఎవరు పెట్టుకున్న మాటాషే

### ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్


విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్

**తొగుట, నవంబర్ 16, ప్రభాతవార్త :** తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ ం కోసం కృషి చేస్తున్న సిఎం కెసిఆర్‌తో ఎవరు పెట్టుకున్న మాటాషే అని ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్ అన్నారు.తొగుట మండల పరిధిలోని రాంపూర్‌లో బుధవారం అయన విలేకరులతో మాట్లాడారు. డబ్బుల సంచులతో బిజెపి రాజకీయాలు చేయాలని చూస్తుందని సమయం వచ్చినప్పుడు ప్రజలు బుద్ది చెబుతారని హెచ్చరించారు. ప్రధాని మోడీ, హోంశాఖ మంత్రి అమిత్ షాలకు చెబుతునా ్న.. మీరు ఎవరితోనైనా పెట్టుకోవాలని కానీ సిఎంతో పెట్టుకుంటే తట్టుకోలేరని హెచ్చరించారు. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో ముగ్గురు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిజాయితీగా వ్యవహరించడంతో బిజెపి నాయకులకు చెంపపెట్టుగా మారిందన్నారు. 8 రాష్ట్రాలలో బిజెపి అధికారంలో లేకున్న ఇతర ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. సిఎం కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ఇతర రాష్ట్రాలు కోరుకుంటున్నాయన్నారు. మునుగోడులో బిజెపికి ప్రజలు గుణపాఠం చెప్పారని ఇప్పటికైనా పద్దతి మార్చుకోవాలన్నారు. అనంతరం మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఎమ్మెల్సీని ఘనంగా సత్కరించారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు హరికృష్ణారెడ్గి, దోమల కొమురయ్య, కంది రాంరెడ్డి, సిరినేని గోవర్ధన్‌రెడ్డి, కంకణాల నర్సింలు, మల్లయ్య, నర్సింలు, ప్రేమలత చంద్రారెడ్డి, వరలక్ష్మి స్వామి, రజిత శ్రీశైలం, కలీమొద్దీన్, లలితరమేష్, స్వామి, శరత్, సుమలత, కనకయ్య, శ్రీనివాస్, కనకయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి, నర్సింలు, యాదగిరి, నరేందర్‌గౌడ్, రమేష్‌గౌడ్, మల్లేశం, కిరణ్‌కుమార్‌రెడ్డి, బిక్షపతి, నర్సింలు, కనకరాజు, రాములు, వెంకట్, అరుణ్‌కుమార్, కనకయ్య, బాలరాజు, వికాస్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్‌గా వాల్దాస్ మల్లేష్‌గౌడ్

**నర్సాపూర్, నవంబర్ 16, ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణానికి చెందిన వాల్దాస్ మల్లేష్‌గౌడ్ భారతీయ జనతాపార్టీ నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్‌గా రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండిసంజయ్ అధ్వర్యంలో నియమించడం జరిగింది. నర్సాపూర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్‌గా ఎన్నికైన సందర్బంగా వాల్దాస్ మల్లేష్‌గౌడ్ బుదవారం మెదక్ కు వెళ్లి బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్‌ను మార్యధ పూర్వకంగా కలిశారు రాష్ట్ర బిజెపి నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్‌గా నియమించడం పట్ల వారు అబినందనలు తెలియజేసి వాల్దాస్ మల్లేష్‌గౌడ్ ను శాలూవాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్‌గా ఎన్నికైన వాల్దాస్ మల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండిసంజయ్ తనను అసెంబ్లీ కన్వీనర్‌గా నియమించినందుకు నర్సాపూర్ నియోజకవర్గంలో బిజెపి పార్టీని మరింత భలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ మేరకు పలు గ్రామాల్లో బిజెపి పార్టీలో పలువురి యువకులను ప్రజలను బిజెపి పార్టీలో చేర్పించానని తెలిపారు. కాగా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నర్సాపూర్ నియోజక వర్గంలో బిజెపి జెండాను ఎగుర వేయడమే ధ్యేయంగా పనిచేస్తానని వాల్దాస్ మల్లేష్‌గౌడ్ అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్,శివ్వంపేట అధ్యక్షులు రవిగౌడ్, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మల్లేష్‌యాదవ్, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శిహరిగౌడ్, నాయకులు ఆంజనేయులు, పొతరాజు,అనిల్ ,ప్రవీణ్, సురేశ్, మహేందర్‌గౌడ్, రాజెశ్, వేణుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.


బిజెపి అసెంబ్లీ కన్వీనర్‌గా ఎన్నికైనా సందర్భంగా జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్‌ను కలిసిన వాల్దాస్ మల్లేష్‌గౌడ్ తదితరులు

# లారీలు రావు.. ధాన్యం పోదు

### సొసైటి కేంద్రం నిర్వాహకుల నిర్లక్ష్యంపై రైతుల ఆగ్రహం

**మెదక్,నవంబర్ 16, ప్రభాతవార్త:** కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రోజులు గడుస్తు న్నా కేవలం ఒక్క లారీ మాత్రమే వచ్చిందని, మదూ ర్ రైతులు ఆరోపించారు. కొనుగోలు కేంద్రంలో 15 లారీల ధాన్యం బస్తాలు ఉన్నాయని, సొసైటి వారు కూడ పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం రైతులు పెద్ద ఎత్తున మదూర్ సొసైటి కార్యాలయానికి వెళ్లి తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యంను తరలించకుండా సొసైటి అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పట్టించుకోవడం లేదని రైతులు వాపోయారు. గజగట్లపల్లి గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో ధాన్యం బస్తాలు తూకం వేయడానికి ఒక్కో బస్తాకు 15 రుపాయలను వసూలు చేస్తున్నారని, లారీలు రాకపోతే మరో రెండు రుపాయలు అదనంగా చెల్లిస్తే లారీలు వస్తాయని రైతులు ఆరోపించారు. డబ్బుల విషయమై సొసైటి అధికారులకు విన్నవించుకున్నా కూడ పట్టించుకునే పాపాన పోలేదని రైతులు తెలిపారు.


మదూరులోని సొసైటీ కేంద్రం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

### పట్టించుకోని సొసైటీ చైర్మన్

**రైతు సాయిబాబా , గజగట్లపల్లి**

దాన్యం తరలించడంలో నిర్వహకులు జాప్యం చేస్తున్నారని, లారీలను పంపాలని మదూర్ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డికి గ్రామ రైతులం సమాచారం అందించాం. బుదవారం ఉదయం గజగట్లపల్లి, మదూర్ గ్రామాల కోనుగోలు కేంద్రాలకు లారిలు వస్తున్నాయని చైర్మన్ తెలిపాడు. కాని ఎక్కడ కూడా ఒక్కలారీ రాలేదు. సాయంత్రం అయాన లారీలు రాకపోవడంతో ఫోను ద్వారా ప్రయత్నించినా చైర్మన్ సప్పందించలేదు. అధికారులు చొరవ తీసుకోని లారీలను తరలించాలి. రైతులకు న్యాయం చేయాలి.


మదూర్ సొసైటీ కేంద్రానికి తాళం వేసిన రైతులు


శ్రీశైలం మల్లన్నస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, టిఆర్ఎస్ శ్రేణులు

## శ్రీశైలం మల్లన్నస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్

**సంగారెడ్డి, నవంబర్ 16, ప్రభాతవార్త:** మనుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభార్ ఉప ఎన్నికల్లో విజయం సాధించినందుకు బుధవారం నాడు అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ శ్రీశైల మల్లికార్జునస్వామి దేవాలయాన్ని టిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి దర్శించుకొని, స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. ఎమ్మెల్యే వెంట తెరాస రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్, సీనియర్ నాయకలు కశీనాథ్, వరం చైర్మన్ వీరారెడ్డి, మునిపల్లి మండట టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వారణాసి సతీష్ కుమార్, మునిపల్లి మండలం నుండి మండల రైతు బంధు సమితి అధ్యక్షులు పరశురామ్ గౌడ్, అంతారం సర్పంచ్ శంకర్, మండల రైతుబంధు సమితి సభ్యులు బక్కన్న, మండల టిఆర్ఎస్ నాయకులు తాటిపల్లి మల్లేశం, అంతారం గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణ సౌకర్యాలు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటాం

### మెదక్ జిల్లా డిప్యూటీ ఆర్ఎం దైవాదీనం


డిప్యూటీ ఆర్ఎం దైవాదీనంకు వినతులు అందజేస్తున్న దృశ్యం

**కంగ్టి, నవంబర్ 16, ప్రభాతవార్త:** ప్రయాణ సౌకర్యాలు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఉమ్మడి మెదక్ జిల్లా డిప్యూటీ ఆర్ఎం దైవాదీనం అన్నారు. బుధవారం నాడు సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం మండల కేంద్రమైన కంగ్టి ఎంపీపీ కార్యాలయంలో ప్రజల వద్దకు ఆర్టీసీ అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రయాణికుల సమస్యలు, బస్సు సర్వీసుల పునరుద్ధరణకు ప్రజల నుండి వచ్చిన వినతులపై ఆయన అధ్యయనం చేశారు. త్వరలో కంగ్టి నైట్ హాల్ట్ బస్సు, కంగ్టి నుండి హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్, తడ్కల్ మీదుగా హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ బస్సులను పునఃప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా ప్రయాణికులు, ప్రైవేటు వాహనాల్లో వెళ్లరాదని, ఆర్టీసి బస్సుల్లో సురక్షిత ప్రయాణం చేయాలని కోరారు. రూట్లలో నడిచే సర్వీస్ నుండి కలెక్షన్ రాకపోతే సంస్థ నష్టపోతుందన్నారు.ఆర్టీసీ బస్సులను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దూర ప్రాంతాల యాత్రలకు వెళ్లే వారికి, పెళ్లిళ్లకు తమ ఖేడ్ డిపో సంబంధిత అధికారికి ఫోన్ చేసి సర్వీస్ను బుకింగ్ చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కంగ్టి ఎంపీపీ సంగీతవెంకట్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ తనయుడు, ఖేడ్ డిపో సిఐ ప్రవీణ్ కుమార్, రాధాకృష్ణ, శివశంకర్, మారుతి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్ఓఎఫ్ఆర్ దరఖాస్తుల

# స్క్రూటినీ పారదర్శకంగా జరగాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్

**సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 16, ప్రభాతవార్త:** జిల్లాలో ఆర్ఓఎఫ్ కింద వచ్చిన దరఖాస్తులన్నింటిని పారదర్శకంగా స్క్రూటినీ చేయాలని జిల్లా కలక్టర్ డాక్టర్ ఎ శరత్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు వీరారెడ్డితో కలిసి పోడు దరఖాస్తుల వెరిఫికేషన్, సబ్ డివిజన్ స్థాయి కమిటీ స్క్రూటినీ, సమావేశాలు, ఆన్లైన్ అప్లోడ్ తదితరాల పురోగతిని సమీక్షించి ఆయా విషయాలలో పలు సచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ పోడు దరఖాస్తులకు సంబంధించి సబ్ డివిజన్ స్థాయి కమిటీ సమావేశాలు పూర్తిచేసి జిల్లా స్థాయి స్క్రూటీని కమిటీకి పంపాలని రెవెన్యూ డివిజనల్ అధికారులు సూచించారు. సబ్ డివిజన్ స్థాయి కమిటీలు స్క్రూటినీలో పాటించాల్సిన నిబంధనలు, పరిశీలించాల్సిన అంశాలు, ఆర్ఓఎఫ్ఆర్ క్లేమ్స్ ఏ విధంగా చేయాలన్న దానిపై సూచనలు చేశారు. స్క్రూటినీ చేసిన పిమ్మట జిల్లా స్థాయికి పంపాల్సిన క్లైమ్ అన్నింటిని ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ప్రాపర్‌గా ప్రతిపాదనలు పంపాలన్నారు. ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి స్క్రూటీని చేసి అర్హత/అనర్హతను నిర్ణయించాలన్నారు. సబ్ డివిజన్ లెవల్ కమిటీ ఆయా ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి జిల్లా స్థాయి కమిటీకి పంపాలని కోరారు. జాప్యం లేకుండా అటవీ, పంచాయతీ, రెవెన్యూ, ఆయా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జెడ్పి డిప్యూటీ సీఈఓ, డిఎఫ్ఓ శ్రీధర్‌రావు, డిపిఓ సురేష్ మోహన్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఫిరంగి, మండల ప్రత్యేక అధికారులు, డిఎల్‌పిఓలు, జహీరాబాద్, నారాయణఖేడ్ రెవెన్యూ డివిజనల్ అధికారులు, అటవీశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శరత్, సమావేశానికి హాజరైన జెసి వీరారెడ్డి, జిల్లా అధికారులు

## పాఠశాల స్లాబ్ కూలి కార్మికుడి మృతి

**సంగారెడ్డి, నవంబర్ 16, ప్రభాతవార్త:** నూతన పాఠశాల నిర్మించేందుకు పాత పాఠశాల కిటికీలు తొలగిస్తుండగా స్లాబ్ కూలడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం పట్టణంలో చోటు చేసుకుంది. రామచంద్రాపురం ప్రాథమిక పాఠశాలకు అభివృద్ధి కొరకు ఇటీవల నిధులు మంజూరయ్యాయి. దీనితో పురాతన పాఠశాలను కూల్చే పనులు మొదలు పెట్టారు. ఈ క్రమంలో బుధవారం ఉదయం పాత పాఠశాల కిటికీలు తొలగిస్తుండగా అక్కడే పనిచేస్తున్న శేఖర్ (44) పై స్లాబ్ పడిపోయింది. దీంతో స్లాబ్ శిథిలాల కింద పడి శేఖర్ అక్కడికక్కడే మృతిచెందాడు. నల్లగొండ జిల్లాకు చెందిన శేఖర్ స్థానికంగా ఉంటూ పనిచేసుకుంటున్నాడు. స్థానికులకు విషయం తెలియడంతో బాధతో విచారం వ్యక్తం చేశారు.

## రాజా సురేందర్‌రెడ్డి అంత్యక్రియలకు ప్రముఖుల హాజరు

**శివ్వంపేట, నవంబర్16 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలానికి చాలా ఏళ్లుగా సంస్థానాధీశులుగా పేరు గాంచిన శివ్వంపేట మండలం దొంతి గ్రామానికి చెందిన రాజా సురేందర్‌రెడ్డి సోమవారం మృతి చెందడం జరిగింది. ఈ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు భూములతో పాటు ఆర్థికంగా ఆదుకున్న ఘనత సురేందర్‌రెడ్డికే దక్కింది. ఆయనకు కూతురు పద్మావతి, కుమారుడు సంజయ్‌కుమార్‌రెడ్డి ఉన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో రాజా సురేందర్‌రెడ్డి కుటుంబంతో అప్పట్లో ఉన్న మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రముఖులతో సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు పలువురు అంటున్నారు. 1956 నుండి 1985 వరకు ఆయన దొంతి సంస్థాన పరిధిలో అధిపతిగా వ్యవహరించిన విషయం తెలిసిందే. స్వర్గీయ సురేందర్‌రెడ్డి కూతురు అమెరికాలో డాక్టర్‌గా, కుమారుడు సంజయ్‌కుమార్‌రెడ్డి హైదరాబాద్‌లో కంటి వైద్యుడిగా పని చేస్తున్నాడు. సురేందర్‌రెడ్డి మరణ వార్త తెలియగానే వందలాదిగా మండల ప్రజలు అంత్యక్రియలకు హాజరయ్యారు. ఆయన మండల ప్రజలకు అందించిన ఆస్తులు, ఆర్థిక సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని ప్రజలు అంటున్నారు. అంత్యకియలకు హాజరైన వారిలో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి, శివ్వంపేట ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పబ్బా రమేష్ గుప్త, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, టీపీసీసీ అధికార ప్రతినిధి రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు కె. సుదర్శన్‌గౌడ్‌లతో పాటు చిగుళ్లపల్లి శ్రీనివాస్‌గుప్త, లక్ష్మీకాంతరావు, కల్లూరి ముత్యాలు పటేల్, మండల కోఆప్షన్ షభ్యులు లాయక్, పూల అర్జున్, షఫీయోద్దీన్ ఉన్నారు.


సురేందర్‌రెడ్డికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునితా లక్ష్మారెడ్డి



గిరిజన రైతులకు డ్రిప్ఇరిగేషన్ పైపులు అందచేస్తున్న సర్పంచ్ సంతోష్ నాయక్

## గిరిజన రైతులకు డ్రిప్‌పైపులు అందజేత

**హుస్నాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త :** హుస్నాబాద్ డివిజన్‌లోని అక్కన్నపేట మండలం కపూర్‌నాయక్‌తండ గ్రామంలో బుధవారం గిరిజన రైతులకు డ్రిప్‌పైపులను సర్పంచ్ బానోతు సంతోష్‌నాయక్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవికాలంలో వ్యవసాయానికి ఎంతో వినియోగమవుతుందని దీనిని ఇక్కడి గిరిజన రైతాంగం ఉపయోగించుకోవాలని సంతోష్‌నాయక్ సూచించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ అజ్మీర తిరుపతినాయక్, వ్యవసాయ విస్తీర్ణఅధికారి రవళి, వెంకటరెడ్డి, మాలోతు విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలపై ప్రజలకు అవగాహన ఉండాలి : ఎఎస్ఐ

**హుస్నాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త :** ప్రజలకు నేరాలపై స్పష్టమైన అవగాహన ఉండాలని ఏఎస్సై మల్లేషం అన్నారు. బుధవారం పట్టణంలోని వివేకానంద డిగ్రీ కళాశాలలో షీటీమ్ డివిజన్ ఇన్‌చార్జి ఏఎస్సై నేరాలపై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఆయన చెప్పారు. పిల్లల భవిష్యత్తు పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బస్టాండ్, పాఠశాలలు, కళాశాలల వద్ద అల్లరి మూకలపై పోలీసుల నిఘా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రజిత, దూదియానాయక్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ కృషితో పెరిగిన మత్స్య సంపద

**కొండపాక, నవంబర్ 16, ప్రభాతవార్త:** మండలపరిధిలోని 98 చెరువులకుగానూ 18 లక్షల 4430 చేపపిల్లలను పంపిణీ చేయడం జరిగిందని ఎంపిపి ర్యాగల సుగుణదుర్గయ్య అన్నారు. సర్పంచ్ చిట్టి మాధురి దేవేందర్‌రెడ్డితో కలిసి బుధవారం మండల కేంద్రంలోని బతుకమ్మ చెరువులో ఉచిత చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం కెసిఆర్ పేదలను ఆదుకోవడానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మత్స్యశాఖ ఎడి మల్లేశం, డైరెక్టర్ అకారం సత్తయ్య, ముదిరాజ్ సంఘం చైర్మన్ రాజు, టిఆర్ఎస్ నాయకులు మంచాల కనకరాములు, అరుట్ల కనకయ్య, గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సింగటం రాములు తదితరులు పాల్గొన్నారు.

**దుద్దెడలో...**



దుద్దెడలో చేప పిల్లలను వదులుతున్న ప్రజాప్రతినిధులు

సిఎం కెసిఆర్ కృషితో రాష్ట్రంలో మత్స్యసంపద పెరిగిందని సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు అరెపల్లి మహదేవ్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలోని నల్ల చెరువులో బుధవారం ఉచిత చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అన్ని కులాల సంక్షేమానికి కృషిచేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి గురజాడ బాలాజీ, జీకురు యాదగిరి, చిలుముల నరహరి, కాట కిష్టయ్య, మిద్దె భూమయ్య, గొడుగు కనకయ్య, చిలుముల పర్శరాములు పాల్గొన్నారు.

## కిచెన్ షెడ్, టాయిలెట్ల నిర్మాణ పనులు ప్రారంభం



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

**కొండపాక, నవంబర్ 16, ప్రభాతవార్త :** మండలపరిధిలోని ఖమ్మంపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించనున్న కిచెన్ షెడ్, టాయిలెట్ల పనులను ఎంపిపి ర్యాగల సుగుణదుర్గయ్య బుధవారం ప్రారంభించారు. నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిన మంత్రి హరీష్‌రావు, గడ ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ యాటేల్ల యాదవ్వ మల్లయ్య, ఎంపిటిసి యాదగిరి, పిఆర్ ఎఈ తిరుపతిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు జ్యోతి, ఉపసర్పంచ్ బొగ్గుల బాలయ్య, ఎస్ఎంసి చైర్మన్ బురుజుకింది మల్లయ్య, టిఆర్ఎస్ నాయకలు జిర్ర రాజు, శ్రీనివాస్, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## లోక కళ్యాణార్థమే శత చండి యాగం



కుంకుమార్చన నిర్వహిస్తున్న మహిళలు

**నంగునూర్, నవంబర్ 16, ప్రభాతవార్త :** లోక కళ్యాణార్థమే శత చండి యాగం నిర్వహిస్తున్నామని ద్వివేది జనమంచ సీతారామశర్మ అన్నారు. మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా బుధవారం 3వ రోజు సామూహిక కుంకుమార్చన, ఏకోత్తర, సత్తి, చతుర్వేద పారాయణం, విశేష హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామశర్మ మాట్లాడుతూ చోళరాజులు వెయ్యి యేండ్ల కిందట పాలమాకులలో నిర్మించిన శంభు దేవాలయం శిథిలా వ్యవస్థకు చేరిందన్నారు. అలయాన్ని పునర్ నిర్మాణం చేయడానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా శృంగేరి వేదపండితుల చేత 5 రోజుల పాటు ప్రత్యేక పూజలు శత యండి మహాయాగం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో యజ్ఞ నిర్వాహకులు తంగిరాల శివకుమార్ శర్మ, జనమంచ సీత్తరి శర్మ, తులసమ్మ, భక్తులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ పంటల సాగుతో రైతులకు అధిక లాభాలు

**ములుగు, నవంబర్ 16 (ప్రభాతవార్త):** ఆయిల్‌ఫామ్ పంటల సాగుపై రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం మండలకేంద్రమైన ములుగు రైతువేదికలో ఆయిల్‌ఫామ్ పంటల సాగుపై రైతులకు ప్రభుత్వం అందించే సబ్సిడీ, సాగు చేస్తే రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందని ఉద్యానవన శాఖ అధికారి సౌమ్య వివరించారు. ఈ పంట సాగు చేయడం వల్ల ఖర్చు తక్కువగా ఉంటుందని, మొదటి మూడు సంవత్సరాలు పంటను రక్షిస్తే 30 సంవత్సరాలు రైతులను ఈ పంట పోషిస్తుందని అన్నారు. మొదటి మూడు సంవత్సరాల కాలంలో అంతర పంటలైన మొక్కజొన్న, కంది, కూరగాయలు సాగు చేయవచ్చని, మార్కెట్‌లో అధిక డిమాండ్ ఉన్న పంటలను సాగు చేసుకొని ఆర్థికంగా లాభపడవచ్చని సూచించారు. ఇప్పటి వరకు ములుగు మండలంలో 77 ఎకరాలలో ఆయిల్‌ఫామ్ పంట సాగు చేయడం జరుగుతుందని, మిగతా రైతులు కూడా ఈ పంటపై శ్రద్ధ వహించి పంటలు సాగు చేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ప్రగతి, ఏఈఓ పృథ్వి, రైతులు పాల్గొన్నారు.




మర్కుక్‌లో నిరసన తెలుపుతున్న టిపిటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు




మిర్‌దొడ్డిలో నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**మిరుదొడ్డి, నవంబర్ 16, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్రశాఖ పిలుపుమేరకు కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం భోజన విరామ సమయంలో కెజిబివి మిరుదొడ్డిలో మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిరసనప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ సీనియర్ నాయకులు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, కాంట్రాక్టుపద్ధతిలో పని చేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందిని క్రమబద్ధీకరణ చేయాలన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు వర్తించే అన్ని సెలవు నిబంధనలు వర్తింప చేయాలన్నారు. ఈనెల 26న సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట, డిసెంబర్ 3న హైదారాబాద్‌లోని విద్యాశాఖ డైరెక్టరేట్ వద్ద జరిగే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ నాయకులు మల్లేశం, శివాజీ, జానకీ రాములు, అమరేంద్రచారి, అబ్రహం, బిక్షపతి, వెంకటరాజం, స్వర్ణలత, భగవతి, శ్యామల, ఊర్మిళ, శ్యామల, స్వప్న, రాజేశ్వరి, సునిత, విజయ, స్రవంతి, వెన్నెల, సునీతీ తదితరులు పాల్గొన్నారు.

**మర్కుక్‌లో...**

**మర్కుక్, నవంబర్ 16 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాల ముందు మధ్యాహ్న భోజన విరామ సమయంలో టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, మండల అధ్యక్షుడు విద్యాధర్‌రెడ్డి మాట్లాడుతూ కెజిబివి టీచర్లు, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో మూడంచెల పోరాట కార్యక్రమాలను తీసుకుంటున్నామని, మొదటిదశలో భాగంగా కెజిబివి పాఠశాలల ముందు నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగిందన్నారు. కెజిబివి టీచర్లను ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలని, రెగ్యులర్ పేస్కేల్ వర్తింప జేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కెజిబివి పాఠశాలలో ఉపాధ్యాయులు రాత్రి సమయంలో విధుల నుండి తప్పించి వార్డెన్లను నియమించాలని, ప్రతి యేటా రెన్యువల్ చేసే పద్ధతిని తొలగించాలని కోరారు. పాఠశాలల్లో విద్యార్థులకు కావాల్సిన కనీస సౌకర్యాలు, దుప్పట్లు, బాక్స్‌లు మొదలగు వస్తువులను సరఫరా చేయాలని కోరారు. పాఠశాలలో నీటి వసతులను మెరుగుపర్చి విద్యార్థులకు వేడి నీళ్ల అందించే సోలార్ ప్లాంట్‌లను రిపేర్ చేయించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బాలకిషన్, సీనియర్ నాయకులు ఖదీర్, శ్రీనివాస్, ఫనిధర్, కెజిబివి ప్రత్యేకాధికారి భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కర్కపట్లలో భూ సమస్యలను పరిష్కరించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సందబోయిన ఎల్లయ్య

**మర్కుక్, నవంబర్ 16 (ప్రభాతవార్త):** కర్కపట్లలోగల భూ సమస్యలు పరిష్కరించి పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని కర్కపట్ల గ్రామంలో నెలకొన్న అన్ని రకాల భూ సమస్యలు పరిష్కరించాలని, పోడు వ్యవసాయంచేస్తున్న రైతులకు సర్టిఫికెట్స్ జారీ చేయాలని, అలాగే కాలువల్లో భూములు కోల్పోయినవారికి నష్టపరిహారం అందించాలని ఆయన కోరారు. కర్కపట్లలో 41, 63, 322, 323, 324, 325 సర్వే నెంబర్లలోని 350 ఎకరాల్లో సుమారు 80 మందికి పైగా రైతులు ఉన్నారని, వారసత్వంగా గత 50 ఏళ్ళకు పైబడి వ్యవసాయం చేసుకుంటున్నారని, వారికి ఇప్పటి వరకు సర్టిఫికెట్స్ ఇవ్వలేదని డిమాండ్ చేశారు. గ్రామంలో సమగ్రంగా సర్వే నిర్వహించి భూ సమస్యలన్నింటినీ పరిష్కరించాలని కోరారు. రైతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, పట్టా పహానీ రికార్డులు ఇతరుల పేరున వస్తున్నాయని వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంబంధంలేని వ్యక్తులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు రైతులను బెదిరిస్తూ వారి భూములను గుంజుకొని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారని, దీనిపట్ల అధికారులు స్పందించి రైతులకు తగు న్యాయం చేయాలని తెలిపారు. సర్వే నెం.93, 138లో ఫారెస్ట్ అసైన్‌మెంట్ భూముల్లో వ్యవసాయం చేసుకున్న వారికి సర్వే చేసి పట్టాలు అందించాలని డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాల క్రితం వ్యవసాయం చేస్తున్న భూముల్లో కొండపోచమ్మ కాలువ నిర్మించడం జరిగిందని, రైతులకు నేటి వరకు నష్టపరిహారం అందలేదని వారికి వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకోవాలన్నారు. ఆయనతో పాటు మధు, సత్యనారాయణ, మహేందర్, శ్రీశైలం ఉన్నారు.



మాట్లాడుతున్న సందబోయిన ఎల్లయ్య



అనూషకు నియామకపత్రం అందజేస్తున్న జిల్లా అధ్యక్షురాలు అరుణరెడ్డి

## తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే

### బిజెపి మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు అరుణరెడ్డి

**వర్గల్, నవంబర్ 16 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో బిజెపి పార్టీ భారీ మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని సిద్దిపేట జిల్లా బిజెపి మహిళా మోర్చ అధ్యక్షురాలు అరుణరెడ్డి, వర్గల్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ శ్రీకాంత్‌లు పేర్కొన్నారు. బుధవారం వర్గల్ మండల బిజెపి మహిళా మోర్చ అధ్యక్షురాలిగా శ్రీరామ్ అనూషను నియమించి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న ప్రతి ఒక్క పథకాలను వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అవలంభిస్తున్న విధానాలకు కాలం చెల్లనుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను అందకుండా చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా వైస్ ప్రెసిడెంట్ భాగ్యలక్ష్మి, మహిళా నాయకులు పాల్గొన్నారు.

### క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాలి

**నర్సాపూర్, నవంబర్ 16, ప్రభాతవార్త:** ఈ నెల 19 నుండి 20 వరకు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో జరిగే 7వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ చాంపియన్‌షిప్‌లో జిల్లా జట్టు రాణించాలని గిరిజన సంక్షేమ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ బిక్షమయ్య అన్నారు. నర్సాపూర్ అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల పాఠశాలలోని సాఫ్ట్‌బాల్ అకాడమీ మైదానంలో జరిగిన జిల్లా జట్టు ఎంపికకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యి క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఈఎంపిక ప్రక్రియలో జిల్లా నుండి సుమారు 60 మంది బాలురు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో గిరిజన సంక్షేమ మెదక్ జిల్లా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ సుజాత, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు అజయ్‌కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్‌శర్మ, కోశాధికారి గోవర్ధన్‌గౌడ్, సాఫ్ట్‌బాల్ అకాడమీ కోచ్ శానవాజ్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన జిల్లా జట్టు క్రీడాకారులు



మాట్లాడుతున్న ఆర్ఎం సుదర్శన్

## రంగంపేటలో 'ప్రజల వద్దకు ఆర్టీసీ'

**కొల్చారం, నవంబర్16 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రంగంపేట గ్రామంలో బుధవారం ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మెదక్ రీజనల్ మేనేజర్ సుదర్శన్, డిపో మేనేజర్ రవిచందర్, అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ సుదర్శన్ మాట్లాడుతూ టీఎస్ ఆర్టీసీ ఎన్నో రకాల రాయితీతో లాభనష్టాలతో సంబంధం లేకుండా ప్రజలకు సేవ చేస్తుందన్నారు. అదేవిధంగా తిరుపతికి వెళ్లే ప్రయాణికులకు బస్సు టికెట్‌తో పాటు ప్రత్యేక దర్శనం టికెట్ ఇచ్చే సదుపాయం కల్పించబడిందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. సర్పంచి మాట్లాడుతూ రంగంపేట బస్‌స్టాండ్‌లో కంట్రోలర్ నియమించాలని కోరారు. అలాగే జోగిపేట నుండి మెదక్‌కు అరగంటకు ఒక బస్సును వేయాలని, అలాగే మెదక్ నుండి రాత్రి సంగారెడ్డి వైపు 9 గంటలకు ఒక బస్సు వేయాలని కోరారు. దీనికి ఆర్ఎం స్పందించి త్వరలో బస్సులను ఏర్పాటు చేయాలని డీఎంకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి బండి సుజాత రమేష్, ఎంపీటీసీ గోకని మాధవి రాజాగౌడ్, ఉప సర్పంచి, పంచాయితీ కార్యవర్గం, ప్రజలు పాల్గొన్నారు.


### యువ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

**మెదక్, నవంబర్16 ప్రభాతవార్త:** నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవాలలో భాగంగా ఈ నెల 19న మెదక్‌లో నిర్వహిస్తున్న యువ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని పెద్దశంకరంపేట నైజాం విముక్త అమృతోత్సవాల ఉత్సవ కమిటీ అధ్యక్షులు చంద్రశేఖర్, అధ్యక్షురాలు రాజేశ్వరిలు పేర్కొన్నారు. పెద్దశంకరంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్లో నైజాం విముక్త అమృతోత్సవాల పేరుతో వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందినవారికి బుధవారం బహుమతులను, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి యువకులు, పెద్దల అధిక సంఖ్యలో మెదక్‌లో నిర్వహిస్తున్న యువ సమ్మేళనంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా క్షేత్ర సేవ ప్రముఖ్ చంద్రశేఖర్ మార్గదర్శనం చేయనున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు అవినీష్‌రెడ్డి, విఠల్, జిల్లా సంచలన సమితి బాధ్యులు రవి వర్మ, సాయిలు, ఉత్సవ సమితి సంచలన సమితి, బాధ్యులు సర్వేశ్వర్, సంతోష్ కుమార్, సీతారామారావు, మధు, సతీష్‌గౌడ్, విశ్వేశ్వర్, సరళ, రామలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# తడి పొడి చెత్తను వేరుచేసి వాహనాలకు అందించాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

**హుస్నాబాద్, నవంబరు 16,ప్రభాతవార్త :** తడి పొడి చెత్తను వేరుచేసి ఇళ్ల వద్దకు వచ్చే మున్సిపల్ వాహనానికి అందించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న ప్రజలకు సూచించారు. బుధవారం పట్టణంలోని 11వ వార్డు బుడిగ జంగాల కాలనీలో తడి పొడి చెత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మల మూత్ర విసర్జన చేయొద్దని, ప్లాస్టిక్ కవర్లను వినియోగించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ అయిలేని అనితశ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్ మిర్యాల రమేష్, పెరుక భాగ్యరెడ్డి, కోఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్, పర్యావరణ ఇంజినీర్ రవికుమార్, మున్సిపల్‌అధికారి శివకుమార్, ఆర్పీ పద్మ, జవాన్ సారయ్య, ప్రజలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రజిత వెంకన్న

**రూ. 20 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం...**

పట్టణంలోని ఎనిమిదవ వార్డులోని రహదారిని 20 లక్షల రూపాయల యుఎస్ఐడి కింద సిసి రోడ్డు పనులకు చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న శంకుస్థాపన చేశారు.

**అంగన్‌వాడిలో పౌష్టికాహారం అందజేత...**

పట్టణంలోని నాలుగో వార్డులోని బీడీ కార్మిక కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషకులైన గర్భిణీలకు బుధవారం వైస్ చైర్మన్ అయిలేని అనిత శ్రీనివాసరెడ్డి పౌష్టికాహారాన్ని అందచేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ స్వరూప, ఆయాలు స్వరూప,అంగన్‌వాడి విద్యార్థులు ఉన్నారు.

## మహిళల సంక్షేమానికి సిఎం కెసిఆర్ కృషి

### సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటీ రోజాశర్మ

**తొగుట, నవంబర్ 16, ప్రభాతవార్త :** తల్లి బిడ్డకు శ్రీరామ రక్షగా సిఎం కెసిఆర్ నిలుస్తున్నారని సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. మండల పరిధిలోని రాంపూర్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే రఘునందన్‌రావు, ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం ఆమె రాంపూర్‌లోని శ్రీ మదనానంద శారదా క్షేత్రంలో స్పటిక లింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

**బాధిత కుటుంబానికి పరామర్శ**

మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడీల అనితలక్ష్మారెడ్డి కుటుంబాన్ని జడ్పీ చైర్మన్ వేలేటీ రోజాశర్మ పరామర్శించారు. మండల పరిధిలోని తుక్కాపూర్‌లోని అమె స్వగృహంలో గడీల అనితమ్మను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ లక్ష్మారెడ్డి మరణం తీరని లోటని అవేదన వ్యక్తం చేశారు. అమె వెంట పార్టీ నాయకులు జీడిపల్లి రాంరెడ్డి, చెరుకు లక్ష్మారెడ్డి, వంగ కనకయ్య, బోయిని బాలరాజు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**దుబ్బాక, నవంబర్ 16, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నగరం గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన సంద రాజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించాలని టిఆర్ఎస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు, మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆదేశించారు. దీంతో చిట్టాపూర్ గ్రామ సర్పంచ్ పోతనక రాజయ్య, టిఆర్ఎస్‌నేత ముక్క వెంకటపతి బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 7 వేల ఆర్థిక సహాయం అందించారు. వీరివెంట పిఎసిఎస్ చైర్మన్ శేర్ల కైలాసం, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు జీడిపల్లి రవి, ఆత్మ కమిటీ డైరెక్టర్ జీడిపల్లి కిషన్, టెలికం బోర్డు సభ్యులు పాతురి శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యుడు ఎలకపల్లి స్వామి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంద సిద్దిరాములు, జీడిపల్లి శ్రీనివాస్, జీడిపల్లి సురేష్, చింతల కృష్ణ, జిడిపల్లి భాస్కర్, ఎలకపల్లి రాంచంద్రం తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**దుబ్బాక, నవంబర్ 16, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నగరం గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన సంద రాజయ్య కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే రఘునంధన్‌రావు బుధవారం పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట బిజెపి నాయకులు ఉన్నారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

**కొమురవెల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త :** మండలపరిధిలోని కిష్టంపేట గ్రామానికి చెందిన లింగపల్లి దీక్షిత్‌కు అపరేషన్ జరిగింది. దీంతో సిఎం రిలీఫ్‌ఫండ్ కింద దీక్షిత్‌కు రూ.60 వేలు మంజూరయ్యాయి. సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బుధవారం గ్రామ సర్పంచ్ బీమనపల్లి కరుణాకర్, ఎంపిటిసి బందెల దుర్గారెడ్డి అందించారు.ప్రతి పేదోడు కార్పోరేట్ అసుపత్రుల్లో వైద్యం చేయించుకోవడానికి సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతో దోహదం చేస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జుర్రిగల శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి, బొంగు చందురెడ్డి, అకుల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదరణ చూసి ఓర్వలేకే అసత్య ఆరోపణలు

**బెజ్జంకి, నవంబర్ 16, ప్రభాతవార్త:** మానకొండూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, టిఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న అదరణ చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు కవ్వంపల్లి సత్యనారాయణ అసత్య అరోపణలు చేస్తున్నారని ఆపార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు బిగుల్ల మోహన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం కెసిఆర్ ప్రజల అభివృద్ధి కోసం ఎన్నో అద్భుతమైన పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు టిఆర్ఎస్‌పై అర్థం, పర్థంలేని అరోపణలు, విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తే సహించేది లేదన్నారు. రానున్న రోజుల్లో బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నియోజకవర్గ అభివృద్ధికి, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్నారని వివరించారు.

## మగ్గం వర్క్ మహిళలకు మేలు చేస్తుంది



శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**చిన్నకోడూరు, నవంబర్ 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దకోడూరులో మగ్గం వర్క్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు బుధవారం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. నాబార్డ్ సహకారంతో ఐడియల్ రూరల్ డెవలఫ్‌మెంట్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో 15 రోజులు శిక్షణ నిర్వహించి విజయవంతంగా పూర్తి చేసుకున్న మహిళలకు నాబార్డ్ డీడీఎం శ్రీసేసిల్ తిమోతి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మగ్గం వర్క్ మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో మండల ఎపీఎం మహిపాల్, ఐఅర్డీఎస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ కె.రాజలింగం, ఐకెపి సీసీ శ్రీనివాస్‌రెడ్డి, శిక్షకులు కుమారి, మౌనిక, ఎస్‌హెచ్‌జీ మహిళలు పాల్గొన్నారు.

## నేటి నుంచి గ్రామసభలు : ఎంపిడివో ప్రవీణ్

**కొల్చారం, నవంబర్16 ప్రభాతవార్త:** పోడు భూముల సర్వే పూర్తి కావడంతో ఈనెల 17వ తేదీనుండి గ్రామస్థాయిలో గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ప్రవీణ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి రోజు ఎఫ్ఆర్‌సీ కమిటీ ఆధ్వర్యంలో పోతంశెట్టిపల్లిలో గ్రామసభను నిర్వహిస్తామని తెలిపారు. పోడు భూముల రైతులకు సభకు హాజరు కావాలని సూచించారు. గ్రామ సభకు ఫారెస్ట్ అధికారులు, తహశీల్దార్‌తో పాటు వివిధ శాఖల అధికారులు హాజరవుతారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, రైతులు హాజరై సభలను విజయవంతం చేయాలని కోరారు.

## మిర్జాపూర్(బి)లో ఎన్‌సిడి కిట్ల పంపిణీ

**న్యాల్‌కల్, నవంబరు 16, ప్రభాతవార్త:** మండలంలోని మిర్జాపూర్ (బి) గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మిర్జాపూర్ (బి) గ్రామంలో బుధవారం ఎన్‌సిడి కిట్లను పంపిణీ చేశారు. గ్రామస్థులకు ఎన్‌సిడి కిట్లను పంపిణి చేయడంతో పాటు ఆస్పత్రి బాధ్యులు గ్రామంలో విలేజ్ హెల్త్ న్యూట్రేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపతి సూపర్‌వైజర్ శామల మాట్లాడుతూ గ్రామస్థులు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వ్యక్తగత పరిశుభ్రత అవసరమన్నారు. పరిశుభ్రతతోనే ఆరోగ్యం పధిలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The General public is hereby informed that our client Shriram City Union Finance Limited, Direct Channel Branch, Himayathnagar Hyderabad, is dealing with financing business in the course of business **Smt. SHAIK HAZEE BEE W/o Srl. SHAIK LAL MOHAMMAD,** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e.

**SCHEDULE OF THE PROPERTY**

All that the House Bearing Municipal No.5-120/50/1, (PTI No.1244123480) constructed on Plot No.53/Part, admeasuring area 55-97 Square Yards or 46-79 Square Meters with a plinth area of 405 Square Feet in Ground Floor, plinth of 405 Square Feet in Firts Floor, plinth of 405 Square Feet in Second Floor, thus the toal area comes to 1215 Square Feet roof covered with RCC in Survey No.492/A, Situated at Lakshmi Chandra Reddy Colony, Ameenpur Town and Mandal, Sanga Reddy District under Ameenpur Municipality and Bounded by: North: Plot No.53/Part, South: Neighbour's Land, East: 25'-0" Wide Road, West: Neighbour's Land, towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**K. NAGA SRI VALLI**
**Advocate**
HIG-II, Block No.8, Flat No.5,
Baghlingampally, Hyderabad-500044,
Email: Nagasri_valli@yahoo.co.in
Mobile: **9395375845**



కందిలో వరి కొనుగోలు క్రేంద్రాన్ని తనిఖీ చేస్తున్న దృశ్యం

## వరి కొనుగోలు కేంద్రాల తనిఖీ

**కంది, నవంబరు 16, ప్రభాతవార్త:** మండలంలోని ఇంద్రకరణ్, చిద్రుప్ప, కవలంపేట గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిసిఎం మల్లేశం తనిఖీ చేశారు. కేంద్రంలోని రికార్డులను, ట్యాబ్ ఎంట్రీ, కొనుగోలు లావాదేవీలు, ధాన్యం తేమ శాతం తదితర విషయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డిసిఎం మల్లేశం మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రౌతు లకు మద్దతు ధర కొనుగోలు కేంద్రాల ద్వారనే పొందగలగుతారన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దొడ్ల ప్రభాకర్‌రెడ్డి, ఏపియం సుమతి, నాయకులు, ప్రజాప్రతినిధులు శేఖర్, బాబా, అశోక్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలుతున్న రేషన్ బియ్యం సీజ్



రేషన్ బియ్యం తరలిస్తున్న లారీని అదుపులోకి తీసుకున్న దృశ్యం

**జహీరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** గుట్టు చప్పుడు కాకుండా తరలిస్తున్న రేషన్ బియ్యంను పోలీసులు వలపన్ని పట్టుకున్న సంఘటన బుధవారం ఉదయం చోటు చేసుకుంది. కోహీర్ ఎస్ఐ సురేష్ కథనం ప్రకారం...బుధవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో సివిల్ సప్లై అధికారి శ్రీరామ్ సురేష్, కోహీర్ ఎస్ఐ సురేష్‌లు నమ్మదిగిన సమాచారం మేరకు కోహీర్ రైల్వే గేట్ సమీపంలో ఆగి ఉన్న లారీని తనిఖీ చేయగా అక్రమంగా తరలుతునన బియ్యం గుట్టు రట్టయింది. లారీలో 20 టన్నుల పిడియస్ బియ్యన్ని పోలీసులు గుర్తించారు. సీజ్ చేసిన బియ్యం సంచులను దిగ్వాల్లటిని ఏఎంసి గోదాం తరలించారు. పెద్ద చెల్మడకు చెందిన లారీ డ్రైవర్ మహారావు ప్రవీణ్‌ను విచారించగా బియ్యం యజమాని దుద్యాలకు చెందిన మొహమ్మద్ సోహెల్ అని పేర్కొన్నారన్నారు. తాండూర్ నుంచి బియ్యంను తరలిస్తున్నట్లు డ్రైవర్ తెలిడాని ఎస్ఐ సురేష్ తెలిపారు.

## ప్రాథమికోన్నత స్థాయి పాఠశాలల సముదాయ సమావేశం



జెడ్పిహెచ్ఎస్ పెద్దచెల్మెడలో ప్రాథమికోన్నత స్థాయి పాఠశాలల సముదాయ సమావేశం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

**సంగారెడ్డి, నవంబర్ 16, ప్రభాతవార్త:** బుధవారం నాడు జెడ్పిహెచ్ఎస్ పెద్దచెల్మెడలో ఆంగ్లం, సాంఘీక శాస్త్రం, ప్రాథమికోన్నత స్థాయి పాఠశాలల సముదాయం సమావేశం స్థానిక సిఆర్‌పి విఠల్, పెద్దాపురం, దుర్గయ్య, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి స్థానిక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి సుధాకర్ అధ్యక్షతన వహించి మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులను అనుగుణంగా ఉధ్యాయులు తమ బోధన నిర్వహించాలని, విభిన్న పద్ధతుల ద్వారా పిల్లలకు బోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ గోపాల్, ఉపాధ్యాయులు ఉషశ్రీ, హైమావతి, హేమలత, ఎస్తేర్‌రాణి చంద్రయ్య, దుర్గయ్య పాల్గొన్నారు.

## మంత్రి మల్లారెడ్డిని కలిసిన లక్ష్మాపూర్ ముదిరాజ్ సంఘం నాయకులు

**శామీర్‌పేట, నవంబరు 16, ప్రభాతవార్త**

లక్ష్మాపూర్ గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు రాష్ట్ర మంత్రి మల్లారెడ్డిని కలిసి సంఘం భవననిర్మాణంకు నిధులు ఇవ్వాలని కోరినట్లు లక్ష్మాపూర్ గ్రామ ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి మంద స్వామి తెలిపారు. బుధవారం ఉదయం మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామం నుంచి ముదిరాజ్ సంఘం నాయకులు మంత్రి మల్లారెడ్డి నివాసంకు వెళ్లి కలిశారు. లక్ష్మాపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం భవన నిర్మాణం పనులు పెండింగ్‌లో ఉన్నట్లు నిధులు ఇవ్వాలని మంత్రిని కోరినట్లు దీనికి మంత్రి మల్లారెడ్డి స్పందించి ముదిరాజ్ సంఘం భవనం నిర్మాణం పూర్తి చేసే వరకు తన సహకారం ఉంటుందని, పూర్తి చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు నాయకులు మంద స్వామి వివరించారు. మంత్రిని కలిసిన వారిలో లక్ష్మాపూర్ గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కటికల వెంకటస్వామి ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మంద స్వామి ముదిరాజ్, ఉపాధ్యక్షులు కావలి నాగరాజు, కోశాధికారి కీసరి భాస్కర్, సెక్రట రీ కటికల గోపి, ముఖ్య సలహాదారులు భీమరి మల్లేశ్, ఎనమైన అంజనేయులు, కె.వెంకటేశ, కె.శంకర్, రాజ్‌కుమార్, ఎం.సత్యనారాయణ, దండు జగ్గయ్య, కటికల సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

## దిగుబడి అంచనా కోసం పంటకోత ప్రయోగం

**కొడంగల్,నవంబర్ 16ప్రభాతవార్త**

దిగుబడి అంచనా కోసం పంటకోత ప్రయోగాలు చేపట్టడం జరుగుతుందని, ఇందుకుగాను పంటకోత ప్రయోగాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర అర్దగణాంక శాఖ సహయ సంచాలకురాలు సౌమ్య అన్నారు.వరి పంట దిగుబడి అంచనా వేయుటకు బుధవారం దౌల్తాబాద్ మండలంలోని కుప్పగిరి గ్రామంలోని రైతు గుండాల్ మదరప్ప సాగు చేసిన వరి పంటను క్షేత్రస్ధాయిలో పంట కోత ప్రయోగాలు నిర్వహించి పంట దిగుబడి అంచనాను పరిశీలించి మాట్లాడారు. చదరపు మీటర్ల వైశాల్యంలో ప్రయోగం చేయగా 13.050కేజీ ధాన్యం ఉత్పత్తి అయినట్లు తెలిపారు.అనంతరం కొడంగల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆటోమెటిక్ వెదర్ స్టేషన్ పనితీరును పరిశీలించారు. జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి నిరంజన్‌రావు,ఉపగణాంక అధికారులు రంగారావు, సరస్వతి,రాములు,రాఘవేందర్‌రావు పాల్గొన్నారు.

### ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

భారతదేశంలోని ప్రముఖ వినియోగదారుల దినోత్సవ వేడుకలు హైదరాబాద్‌లోని ప్రాథమిక పాఠశాలలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా బాలల దినోత్సవం వేడుకలు నిర్వహించింది. ఈ కార్యక్ర మంలో 350 మందికిపైగా విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఇండియాలో కే.శశికిరణ్ రావు మాట్లాడుతూ తాము పిల్లల కోసం అర్థవంతమైన సీఎస్ఆర్ జోక్యాలను అమలు చేస్తున్నామన్నారు. మిడే భోజన కార్యక్రమం పోషకాహార, విద్యకు ప్రాధ్యాతను అందించడం లక్ష్యంగా పెట్టు కుందన్నారు. చిల్డ్రన్స్‌డే సంతోషకరమైన సందర్భాన్ని జరుపుకోవడానికి తాము ఆసక్తి కలిగించేలా కార్యాచరణను నిర్వహించామన్నారు. విద్యార్థులు, సిబ్బంది ఈ వేడుకలో చురుకుగా పాల్గొని ఈ బాలలదినోత్సవాన్ని చిరస్మరణీయమైనదిగా మార్చారన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న అసెంబ్లీ కన్వీనర్ పోచరం రాములు

## బాణసంచ పేలుళ్ల మృతుని కుటుంబానికి రూ.50 లక్షలు చెల్లించాలి: బిజెపి

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబర్ 16, ప్రభాతవార్త:** మంగళవారం టిఆర్ఎస్ ర్యాలీ సందర్భంగా బాణసంచ పేలుళ్లలో గాయపడిన మృతిచెందిన అనే వ్యక్తి కుషాల్ 50 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయాలని బిజెపి పార్టీ సంగారెడ్డి నియోజకవర్గం కన్వీనర్ పోచరం రాములు డిమాండ్ చేశారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అతని మృతికి బాధ్యత టిఆర్ఎస్ పార్టీ కాబట్టి నష్టం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గాయాలపాలైన సుభాష్, సందీప్‌లను 25 లక్షల చొప్పున ఆర్థిక సహాయం చేసి వారిని ఆదుకోవాలని అన్నారు. ఇక ముందు ఇలాంటి కార్యక్రమాలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని పోచారం రాములు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వెంకట్‌నర్సింహారెడ్డి, సంగమేశ్వర్, వాసు, సురేందర్ లు పాల్గొన్నారు.

### పదవి, బాధ్యతలను పెంచింది

సంగారెడ్డి నియోజకవర్గం బిజెపి కన్వీనర్‌గా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్, సీనియర్ నాయకులు గోవర్ధన్, రాజేశ్వర్ దేశ్‌పాండే, జిల్లా నాయకులకు, మండల నాయకులకు ప్రత్యేక ధన్యావాదాలు తెలుపుతున్నట్లు, సంగారెడ్డి నియోజకవర్గం బిజెపి కన్వీనర్‌గా నియమితులైన పోచారం రాములు అన్నారు. పార్టీ నియమాలకు కట్టుబడి, పార్టీ అభివృద్ధికి కృషిచేస్తానని అన్నారు. తనకు లభించిన పదవి మరింత బాధ్యతలను పెంచిందన్నారు.

## సెర్ప్, స్త్రీనిధి సిబ్బందితో రివ్యూ సమావేశం

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబర్ 16, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా సమావేశ మందిరములో సెర్ప్, స్త్రీనిధి సిబ్బందితో ఆ శాఖ జిల్లా గ్రామాణాభివృద్ధి అధికారి సిహెచ్ శ్రీనివాస్ రావు, రివ్యూ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రతి సిబ్బంది యొక్క టార్గెట్, అచివ్‌మెంట్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిసెంబర్-2022 నెలలలో బ్యాంకు లికేజ్ ఋణాలు గాని స్త్రీనిధి ఋణాలు 80 శాతం, జనవరి-2023 ఫ్రిబవరి-2023 నెలలలో వందశాతం ఇచ్చిన టార్గెట్ ప్రకారము పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనదపు డిఆర్‌డిఓ పి సూర్యారావు, డిపిఎంలు జయశ్రీరాజ్, మల్లేశం, రవీందర్, కొముర య్య, సత్యనారాయణ, ఆర్ఎం మోహన్, మండల ఎంపియంలు, సిబిఓ అడిటర్లు స్త్రీ నిధి మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజి పనులు ప్రారంభించిన ఎంపీటీసీ

**సంగారెడ్డి, నవంబర్ 16, ప్రభాతవార్త:** స్థానిక అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని మక్తక్యాసారం గ్రామంలో ఎంపీటీసీ రూ. 2లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను, సీసీ డ్రైనేజీ పనులను బుధవారం నాడు గ్రామ సర్పంచ్ మల్లేశంలో కలిసి ఎంపీటీసీ లక్ష్మినగేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో పల్లెలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కాని పల్లెలాభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. అలాగే అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్, ఎంపీపీ శైలజశివశంకర్, జెడ్పీటీసీ పైతర మీనాక్షి సాయికుమార్, సహకారంతో మక్తక్యాసారం గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటామన్నారు. అంతకు ముందు మక్తక్యాసారంలో సీసీ డ్రైనేజికి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, ఎంపీపీ శైలజ శివశంకర్, జెడ్పిటీసీ పైతర మీనాక్షి సాయికుమార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఊషయ్య, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గోపాల్, వార్డు సభ్యులు సుశీల, సంగమ్మ, గ్రామస్తులు మల్లన్న, జనార్ధన్, చంద్రయ్య, ప్రభు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తులకు జారిమాన

**సంగారెడ్డి టౌన్, నవంబర్ 16, ప్రభాతవార్త:** మంగళవారం నాడు సంగారెడ్డి పట్టణంలో మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తులను బుధవారం నాడు జిల్లా కోర్టు జడ్జి ముందు హాజరు పరచగా రెండవ క్లాస్ మెజిస్ట్రేట్ భాస్కర రావు, 4గురు వ్యక్తులకు 2 వేల రూపాయల చొప్పున 8 వేల రూపాయల, ఒక వ్యక్తి వడ్డే యాదగిరి, రాంనగర్ నివాసి, సంగారెడ్డి కి 2 వేల రూపాయలు చొప్పున, 5 రోజుల జైలు శిక్ష విధించినట్లు, మద్యం తాగి ఎవరు వాహనాలు నడిపిన కఠిన చర్యలు తీసుకుంటామని సంగారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ శ్రీధర్‌రెడ్డి తెలిపారు.

## పోడు భూములపై అవగాహన కల్పించిన ఆర్డిఓ

**చౌడపూర్ నవంబర్16,ప్రభాతవార్త :**

మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో బుధవారం పోడు భూముల రైతులతో నిర్వహించిన గ్రామసభలో ఆర్డిఓ విజయలక్ష్మి పాల్గొన్నారు. పోడు భూములు హక్కులు, సర్వేలపై రైతులకు ఉన్న అనుమానాలు, సమస్యలపై అవగాహన కల్పించి, దరఖాస్తుదారులందరికి పట్టాలు వచ్చే విధంగా పని చేస్తామని ఆర్డిఓ విజయలక్ష్మి అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్ కుమార్,డిటిడిఓ కోటాజీ,ఏడి రామిరెడ్డి, అటవీ శాఖ సిబ్బంది లక్ష్మణ్,మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, గ్రామస్థులు,రైతులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### - డిపిఓ డాక్టర్ రవిందర్ యాదవ్

**పెద్దేముల్, నవంబరు 16,ప్రభాతవార్త:**

కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరు కృషిచేయాలని డిస్ట్రిక్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రవిందర్ యాదవ్ అన్నారు. బుదవారం మండల కేంద్రం లోని పెద్దేముల్, మంబాపూర్ గ్రామాలలో ఇంటింట సర్వే నిర్వహించి కుష్టు వ్యాధి లక్షణాలను, నివారణ కోసం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జే డి డాక్టర్ జాన్ బాబు అధ్వర్యంలో నిర్వహించిన అవగా హన సదస్సులో డాక్టర్ రవిందర్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి లక్షణాలను ప్రాథమిక దశలో గుర్తించి బహుళ ఔషద చికిత్స(యండిటి) (మల్టి డ్రగ్ తెరఫి)అందించినట్లయితే అంగవైకల్యం రాకుండా రోగిని కాపాడవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సర్వే శ్యాంపుల్ టీ మ్ ప్రతినిధులు లోకేందర్, నర్సింహారెడ్డి, లూర్థు,అరుణ,జిల్లా ప్రతినిధు లు ఈశ్వరయ్య పాల్గొన్నారు.

## అనుమానాస్పదస్థితిలో మహిళ మృతి

**మర్పల్లి నవంబర్ 16 పభ్రాతవార్త :** అనుమానస్పదస్థితిలో ఉరి వేసుకుని ఓ మహిళ మృతి చెందిన సంఘటన మర్పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కోట మర్పల్లి గ్ామంలో బుధవారం చోటుచేసుకుంది. కోటమర్పల్లి గ్ామానికిచెందిన గొల్లరత్న మ్మ (35) తన ఇంట్లోని బాత్‌రూంలో ఉరివేసుకుని మృతిచెందిది కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఉన్నాయి.రావులపల్లికి చెందిన పిల్లి గుండ్ల మల్లయ్యలక్ష్మమ్మల కూతురైనా రత్నమ్మను కోటమర్పల్లి గ్రామానికి చెందిన గొల్ల సుభాష్‌కు ఇచ్చి వివాహం జరిపారు. ఓ సంవత్స రం పాటు సంసా రం సాఫిగా జరిగిన మరుసటి సంవత్స రం నుండి వేధించేవారనీ మృతురాలి తల్లిదండ్రులు తెలిపారు.తన కూతురి మరణంపై అనుమానం ఉందనీ వారు పేర్కొన్నారు. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మెరకు మర్పల్లి యస్.ఐ అరుకుమార్ కేసు నమోదు చేసకుని దర్యాప్తు చేస్తూన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

## 'తొలిమెట్టు' అమలుపై సమావేశం

**మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 16 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మక్తాభూపతిపూర్ ఉన్నత పాఠశాలలో బుధవారం తొలిమెట్టు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠ శాలల ఉపాధ్యాయులు తొలిమెట్టు కార్యక్రమం అమలు విధానం గురించి చర్చించారు. పాఠశాలవారీగా సమీక్షా నిర్వహించడం జరిగింది. విద్యార్థుల స్థాయికి అనుగుణంగా బోధన ఉపకరణాలను తయారు చేయడం, విద్యా బోధనలు, వినియోగం గురించి చర్చించడం జరిగింది. టీఎల్ఎం వాడడం వల్ల సులభంగా విద్యార్థులు పాఠ్యాంశాలను అర్థం చేసుకోగలుగుతున్నారు. తొలిమెట్టు కార్యక్రమం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు తెలియజేశారు. సమావేశంలో నోడల్ ఆఫీసర్ వరప్రసాద్, మండల విద్యాధికారి నీలకంఠంలు పాల్గొని ఉపాధ్యాయులకు తొలిమెట్టు కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. ప్రతి ఉపాధ్యాయులు తప్పకుండా పాఠ్య పథకంతోనే బోధించాలని, సంబంధిత బోధనోపకరణాలను వినియోగిస్తూ విద్యార్థులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. మండల విద్యాధికారి ఉపాధ్యాయులతో చర్చిస్తూ ఉపాధ్యాయులు ఉపయోగించే బోధనోపకరణాలను చూసి వారిని అభినందించారు.

## పాత పెన్షన్ విదానాన్ని ప్రవేశ పెట్టాలంటూ టిఎస్ యుటిఎఫ్ అధ్వర్యంలో సంతకాల సేకరణ




రెడ్డిపల్లిలో సంతకాల సేకరణలో పాల్గొన్న టిఎస్‌యుటిఎఫ్ నేతలు

**నర్సాపూర్, నవంబర్ 16, ప్రభాతవార్త:** నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విదానాన్ని ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టామని సంఘం మండల అధ్యక్షుడు గణేశ్, ప్రధాన కార్యదర్శి నాగుల్‌మీరా తెలి పారు. బుదవారం మండల పరిధిలోని రెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులచే సంతకాల సేకరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన జాతీయ విద్యావిధానం ఎన్ఈపి 2020ని రద్దు చేయాలని, పెన్షన్ సంస్కరణల పేరిట 2004 సెప్టెంబర్ 1 నుండి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన పెన్షన్ విధానం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయుల కుటుం బాలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కమిటీ కన్వీనర్ కళారాములు, మండల కమిటీ సభ్యులు రవిరాజ్, కనకరాజు, సయ్యద్ పాషా, కిష్టయ్య, శ్రీహర్షరెడ్డి, ఉపాధ్యాయులు అనురాధా, సత్యవతి, రాధిక, గీత, వెంకటేశం, ప్రదీప్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులు ఏకమైతే హక్కులు సాధించుకోవచ్చు

### మత్స్యశాఖ అధ్యయన కమిటీ సభ్యులు బాల్‌రంగం



కరపత్రం ఆవిష్కరిస్తున్న దృశ్యం

**చిన్నకోడూరు, నవంబర్ 16, ప్రభాతవార్త :** ముదిరాజులు ఏకమైతే హక్కులు సాధించుకోవచ్చని మత్స్యశాఖ అధ్యయన కమిటీ సభ్యులు తుపాకుల బాల్‌రంగం ముదిరాజ్ అన్నారు. మండల కేంద్రంలోని పెద్దమ్మ దేవస్థానంలో బుధవారం ముదిరాజ్ జెండా పండుగలో భాగంగా వాల్ పోస్టర్‌ను మత్స్యకారుల విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, యూత్ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు యామ ధర్మ, జిల్లా ఉపా ధ్యక్షులు మేడికాయల వెంకటేశం, ముదిరాజ్ ప్రతినిధి కీసర పాపయ్యలతో కలిసి అయన ముదిరాజ్‌ల వాల్ పోస్టర్‌ను అవిష్కరించి మాట్లాడారు. తరతరాలుగా ముదిరాజ్‌లు వెనక పడిపోతున్నారని ఐక్యతతో ఉంటే ఎన్నో హక్కులను సాధించుకోవచ్చునని తెలిపారు. ముదిరాజ్ లనుఎ ఏకం చేయ డానికి తెలంగాణ రాష్ట్రంలో సెప్టెంబర్ 21న ముదిరాజ్ జెండా పండుగ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ముదిరాజ్ సంఘాల వద్ద జెండాను అవిష్కరించి జాతి ఐక్యతను చాటాలని పిలుపు నిచ్చారు. ప్రతి ముదిరాజ్ బిడ్డ జెండా పండుగ కార్యక్రమంలో పాల్గొనా లన్నారు. కార్యక్ర మంలో ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు, ప్రజాప్రతి నిధులు ఇట్టబోయిన శ్రీనివా స్, చింతకింది ప్రభాకర్, ఇట్టబోయిన బాల పోషయ్య, చెరుకు పెద్దులు, మద్దికుం ట నవీన్, గాడిచర్ల బాలయ్య, కొత్త శంకర్, ఉప్పరమేన దేవయ్య, చెరుకు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రిత్విక్ మరణంపై మానవ హక్కులకు ఫిర్యాదు

**కొత్తూర్, నవంబర్ 16, ప్రభాతవార్త :**

ఏఎన్ఎం మల్లమ్మ వేసిన వ్యాక్సి న్ వికటించి మూడు నెలల పసి బాలుడు రిత్విక్ మరణించిన విషయం తెలిసిందే. మరణంపై పసి బాలుడి తండ్రి చిటికెల సురేష బుధవారం మల్లమ్మపై మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఆయన కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మా పూర్ సబ్ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం మల్లమ్మ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే తన కుమారుడు చనిపోయాడని ఆ ఫిర్యాదులో పేర్కొన్నాడు. తన కుమారునికి జరిగినట్టు మరెవరికి జరగకూడదంటే ఏఎన్ ఎం మల్లమ్మపై చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా వైద్య వృత్తిలో ఉండే వారికి ఉండాల్సిన ఏ లక్షణాలు మల్లమ్మలో లేవన్నారు. అలాంటి వ్యక్తి వైద్యవృత్తికి పనికిరాదని కేవలం మల్లమ్మ నిర్లక్ష్యం వల్లే తన కుమారుడు చని పోయాడని వాపోయారు. అందువల్ల మల్లమ్మను ఏఎన్ఎం ఉద్యోగం నుంచి తొలగించి మరెవరికి ఇలాంటి అన్యాయం జరగకుండా చూడాలన్నారు. పిర్యా దు చేసిన వారిలో శ్రీశైలంగౌడ్, ఆంజనేయులు పాల్గొన్నారు.



పాపన్నపేట కాంప్లెక్స్ సమావేశంలో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు హరిసింగ్

## విద్యార్థుల ప్రగతికే కాంప్లెక్ సమావేశాలు

**పాపన్నపేట, నవంబర్ 16, ప్రభాతవార్త:** విద్యార్థుల ప్రతగి కోసమే కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, రామావత్ హరిసింగ్ పేర్కొన్నా రు. మండల కేంద్రమైన పాపన్నపేటతో పాటు మండలంలోని కొత్తపల్లి, కుర్తివాడ, కొడపాక గ్రామాల్లోని పాఠశాలల్లో పరిధిలోని బుధవారం కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఆయా పాఠశాల బాధ్యులు పాల్గొన్నారు.

## అస్వస్థతతో కార్మికుడి మృతి

**మెదక్, నవంబర్ 16, ప్రభాతవార్త:** అస్వస్థతో ఓ కార్మికుడు మృతి చెందిన సంఘటన చిన్నశంకరంపేట పట్టణంలో బుధవారం జరిగింది. ఎస్ఐ సుభాష్‌గౌడ్ కథనం ప్రకారం... బీహార్ రాష్ట్రానికి చెందిన ప్రభు దయాల్ సహ(39) పట్టణంలోని ఓ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. అదే పరిశ్రమలోని ఓ గదిలో తన గ్రామానికి చెందిన మంగల్రాయ్‌తో కలిసి ఉంటున్నాడు. కాగా మంగళవారం ఉదయం 8 గంటలకు ఇద్దరు కలిసి పరిశ్రమలో కూలీ పనులకు వెళ్లి సాయంత్రం 6 గంటలకు పని ముగించుకుని గదికి చేరుకున్నారు. తోటి కార్మికులతో రాత్రి 10 గంటలకు భోజనం చేసి నిద్రపోయారు. ప్రభు దయాల్ సహకు బుధవారం ఉదయం 4 గంటల సమయంలో ఛాతిలో నొప్పి వస్తుందని, దగ్గుతుండటంతో వైద్యునికి సమాచారం అందించారు. వైద్యుడు వచ్చి పరిశీలించగా అప్పటికే మృతి చెందాడని తెలిపారు. సహ గ్రామస్తుడు మంగల్రాయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు

**తాండూరు, నవంబరు 16, ప్రభాతవార్త:**

పీపుల్స్ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకొన్నారు. పట్టణంలోని మంతటి పాండయ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వేడుకలలో ముఖ్య అతిథిగా తాండూరు డిఎస్పీ శేఖర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. ప్రస్తుత పో టీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతో పాటు తమ భవిష్యత్ కార్యచరణ ముందుగానే నిర్ణయించుకోవాలని సూచించారు. విద్యార్థులు చక్కగా చదువుకొని కళాశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని ఆకా క్షించారు. అనంతరం కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పలు సాంస్కృ తిక కార్యక్రమాలతో ఆహుతులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఉత్తంచంద్, ప్రిన్సిపాల్ సత్య నందకుమార్, పాలకమండలి సభ్యులు ధారాసింగ్, జనార్ధన్‌రెడ్డి, నర్సింలు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రమాబాయి మహిళా సంఘం నూతన కమిటీ ఎన్నిక

**కొడంగల్ రూరల్, నవంబరు 16 (పభాతవార్త)ః**

మండల పరిధిలోని అన్నారం గ్రామంలో అంబేద్కర్ రమాబాయి మహిళా సంఘం నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నట్లు అంబేద్కర్ యు వజన సంఘం తాలూకా అధ్యక్షుడు రమేశ్‌బాబు తెలిపారు. కమిటీ అధ్య క్షురాలిగా నడిమింటి భవనమ్మ, ఉపాధ్యక్షులుగా నీటూర్ మాణిక్యమ్మ, భక్తిమల్ల శ్యామమ్మ, ప్రధాన కార్యదర్శురిగా యం.కిష్టమ్మ, సహాయ కార్యదర్శురాలిగా గువ్వ అంజమ్మ, కోషాధికారిగా బసమ్మ, కావలి అంజ మ్మ, సలహాదారులుగా లక్ష్మమ్మ, చిన్న నర్స మ్మ, భీమమ్మ, రాములమ్మ, సావిత్ర పకీరమ్మలను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు చిన్నయ్య, కొత్తూర్ బాలు, సి.రా ములు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు పొందిన ఉపాధ్యాయులకు సన్మానం

**కొడంగల్,నవంబర్ 16ప్రభాతవార్త**

విద్యార్దులు విద్యాభివృద్ధి కోసం కృషి చేయడంతో జిల్లా స్ధాయిలో ఆవా ర్డు పొందిన ఉపాద్యాయులకు ఆయా పాఠశాలల ప్రధానోపాద్యాయులు, ఉపాద్యాయులు శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు. బుధవారం ఏర్పాటు చేసిన క్లస్టర్ పాఠశా లల ఉపాద్యాయుల సమావేశంలో సన్మానించారు.ఉత్తమ బోధన తో జిల్లా స్ధాయిలో ఆవార్డు పొందిన ఎంపీపీఎస్ పాతకొడంగల్ పాఠశాల ఉపాద్యాయురాలు ఎం.సంధ్య, ఎంపీపీఎస్ హుస్సేన్‌పూర్ పాఠశాల ఉపాద్యాయుడు బాకారం మల్ల య్యలను జడ్పీహెచ్ఎస్ హస్నాబాద్ క్లస్టర్ జీహెచ్ఎం మారుతి నారాయ ణ,జడ్పీహెచ్ఎస్ కొడంగల్ బాలికల క్లస్టర్ హెచ్ఎం ప్రసన్న, జడ్పీహెచ్ఎస్ రావులపల్లి హెచ్ఎం శామలమ్మలతో పాటు ఆర్పీలు క్రాంతి కుమార్, సిద్దు మల్లేష్ పాల్గొన్నారు.

## బాల్యం నుంచే కళలపై ఆసక్తి పెంపొందిచాలి

### ఎమ్మెల్యే సతీమణి గూడెం యాదమ్మ

**అమీన్‌పూర్, నవంబర్ 16, ప్రభాతవార్త:** విద్యార్థులకు చదువుతో పాటు నాట్య కళలపై ఆసక్తి పెంపొందించేలా బాల్యం నుండి సంపూర్ణ ప్రోత్సా హం అందించాలని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ సూచించారు. అమీన్‌పూర్ మండలం కిష్టారెడ్డిపేట గ్రామ పరిధిలోని దుర్గానగర్‌లో నాట్య కళ డాన్స్ అకాడమీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన నృత్య కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుపై కనబరిచే శ్రద్ధ క్రీడలు, కళలపై కనబరచకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. నాట్య కళ డ్యాన్స్ ఆకాడమీ అధ్వర్యంలో విద్యార్థులకు నాట్యంపై ఆసక్తి పెంపొందిచేలా కార్యక్రమాల రూపొందించడం పట్ల ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం అత్యుత్తమ నాట్య ప్రదర్శన చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గూడెం కల్పన మధుసుదన్‌రెడ్డి, నాట్య కళ ఆకాడమీ నిర్వాహకులు నిషితగౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైస్‌మిల్ యజమానిపై చర్యలు తీసుకోవాలి

**కొడంగల్,నవంబర్ 16ప్రభాతవార్త**

కొడంగల్ పట్టణ శివారులోని రైస్‌మిల్‌ల యజమానిపై చర్యలు తీసుకోవాలని పట్టణంలోని సన్‌సిటికాలనీ వాసులు డిమాండ్ చేశారు.ఈ మేరకు వారు బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ సురేష్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కాలనీకి సమీపంలో గల రైస్‌మిల్ నుంచి వరిపొట్టు ప్రతి నిత్యంతమ ఇళ్ళలోకి వస్తుండడంతో ప్రజలు వివిధ రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతకొన్ని నెలలుగా సమస్యపై రైస్‌మిల్ యజమానికి తెలిపినా పట్టించుకోవడం లేదన్నా రు.రైస్‌మిల్ వాలుగోడలు ఎత్తు పెంచి మిల్లు నుంచి వెలువడే పొట్టు ఇళ్ళలోకి రాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు బంటు గోపాల్,జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాస్,అంబదాస్, బుక్కశివ,ధశరత్,ఖలీద్,తిరుమలేష్ తదితరులున్నారు.

### సరికొత్త రికార్డులు సృష్టిస్తున్న స్కోడా ఆటో

ఇండియాను గ్రోత్‌హబ్‌గా గుర్తించిన తర్వాత స్కోడాఆటో ఇండియా అమ్మకాల్లో సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. ఈ సాధించిన విజయాలకు గుర్తుగా ఇండియా 2.0గ్లోబల్ సమ్మేళనాన్ని నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా స్కోడా ఆటోకు మూడో అతిపెద్ద మార్కెట్‌గా భారతదేశం ఆవిర్భవించింది. ఎప్పటికప్పుడు కొత్త ఉత్ప త్తులను లాంచ్ చేయడం, నిరంతర విక్రయాలవృద్ధి, వేగవంతమైన నెట్‌వర్క్ విస్తరణతో స్కోడాఆటో ఇండియా దూసుకుపోతుంది.

# పరిశ్రమ వ్యర్థాలతో పంటలకు నష్టం..!

## పెద్దమనుషులతో మాట్లాడినా ఫలితం శూన్యం

## పోలీస్‌స్టేషన్‌లో అన్నదాత ఫిర్యాదు

**హుస్నాబాద్,నవంబరు16,ప్రభాతవార్త**

తెగుళ్ళు..చీడపీడలు లాంటి వాటికి బలవుతూ సాగు చేస్తున్న అన్నదాతకు చివర కు కన్నీళ్ళే మిగులుతున్న నేపథ్యంలో దీనికి తోడు పంటకు తెగులులాగ పీల్చిపి ప్పి చేస్తున్న పరిశ్రమల యాజమాన్యాలు తమ యంత్రాలతో వదులుతున్న వ్యర్థా లను సైతం పంటపొలాలకు వదిలేస్తుండటంతో అన్నదాత కోలుకోలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతన్న వైనం ఒకటి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఇది హుస్నాబా ద్ మండలంలోని పందిల్ల గ్రామంలో ఈ దుస్థితిపై రైతు బొమ్మగాని ఎల్లయ్య గౌడ్ తన గోను వివరిస్తూ హుస్నాబాద్ పోలీస్‌స్టేషన్‌లో తనకు న్యాయం చే యాలంటూ ఫిర్యాదు చేసి విజ్ఞప్తి చేస్తున్నారు.ఎల్లయ్య వాంగ్మూలం ప్రకారం తనకు నాలుగు ఎకరాల పొలం ఉందని గత కొన్నేళ్ళుగా తన పంటకు తీవ్ర నష్టం వాటిల్లుతుతన్న నేపథ్యంలో పరిష్కారం కొరకు తమ గ్రామంలోని పెద్దమ నుషుల సమక్షంలో ఫిర్యాదు చేసి న్యాయం పొందాలన ఆశించినా పెద్దమ నుషుల సమక్షంలో మీ సమస్యకు పరిష్కారం చూపుతానని మాటను ఇస్తూ పెడ చెవిన పెడుతున్న పరిశ్రమ యాజమాని తమ పంట పొలాల్లోకి వ్యర్తాలను యధావిధిగా వదిలేసుతండంటంతో తనకు పంట చేతికి సమయానికి పంట నష్టం జరిగి దారుణమైన పరిస్థితి నెలకొంటోందని ఆవేదన చెందుతున్నాడు.తన పొలానికి సమీపంలోనే ఒక పారాబాయిల్డ్ రైస్‌మిల్ యాజామాన్యం తంతుతో దిక్కు తోచని పరిస్థితిలో తాను కొట్టుమిట్టాడుతూ చివరకు తనకు ఎటూ పాలు పోక ఎక్కడా న్యాయం లభించక పోలీసులను ఆశ్రయించి వేడుకుంటు న్నానని ఫిర్యాదును సైతం మూడు రోజుల క్రితం ఇవ్వడం జరిగిందని చెప్పారు.ఈ విషయంపై పోలీసులు తాము పరిష్కారం చూపుతామని చెబుతూనే ప్రభుత్వ సమావేశాలున్నందున ఈ సమావేశాల అనంతరం యజమానిని పిలిపించి మాట్లాడుతామని చెబుతున్నారని ఇప్పటికైనా తనకు పరిశ్రమకు చెందిన యజ మానిని ఒప్పించి న్యాయం చేయాలని బొమ్మగాని ఎల్లయ్యగౌడ్ విజ్ఞప్తి చేస్తున్నా రు. ఈ విషయంలో మధ్యలో జోక్యం చేసుకున్న ఒకరిద్దరు మీడియా పేరు చెప్పి తమ చేతివాటాన్ని చూపించారని రైతు ఎల్లయ్యగౌడ్ వాపోతున్నారు.